


వాంకిడి: పాఠాగూడలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచ్ , నాయకులు



ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోవా లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు



తిర్యాణి : బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనుమాండ్ల జగదీశ్

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



నార్నూర్‌లో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి**
- **నార్నూర్‌లో విస్తృత ప్రచారం**
- **ప్రజలు ఆలోచించి ఓటేయాలి జడ్పీటీసీ అజయ్‌కుమార్**

నార్నూర్,నవంబర్15: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్‌లో వ్యాపారస్తులు, ప్రజలను కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ప్రచారంలో భాగంగా ఓ హోటల్‌లో మిర్చి తీస్తూ ఓటు అభ్యర్థించారు. యువకులు, మహిళలు, ఇతర పార్టీ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధిని చూసే పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి మాట్లాడుతూ, 2014లో భారీ మెజార్టీతో గెలిపించినట్లు,ఇప్పుడు కూడా నార్నూర్,గాదిగూడ మండలాల ప్రజలు తనను ఆశీర్వదించి,కారు గుర్తుకు ఓటు వేసి మెజార్టీలతో గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. ఆలోచించి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి,వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్,ఎంపీటీసీ పరమేశ్వర్,సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్,మండలాధ్యక్షుడు యుర్వేత రూప్‌దేవ్,సహకారం సంఘం ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్,ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తోడసం నాగోరావ్,మాజీ జడ్పీటీసీ జ్ఞానోబాపుష్కర్,కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి,బీఆర్ఎస్వీ ఆసిఫాబాద్‌నియోజక వర్గం ఇన్‌చార్జి కొరల మహేందర్,ప్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాం తారావ్, నాయకులు ఉదయ్‌కాంబ్లే,నర్సింగ్ మోరే,రాథోడ్ రమేశ్, లొకండే చంద్రశేఖర్,షేక్ దాదే అలీ,సయ్యద్‌ఖాశీం,ఫిరోజ్‌ఖాన్,మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**• అన్ని వర్గాల సంక్షేమానికి కృషి**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 25: అన్ని వర్గాల సంక్షేమానికి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. బుధవారం తన నివాసం వద్ద ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కోవా లక్ష్మి సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న బీఆర్ఎస్‌లో చేరారు. కారు గుర్తుకు ఓటు వేసి మద్దతు తెలిపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బా లేశ్వర్ గౌడ్, సంఘం నాయకులు సోమశేఖర్ బుసి భీమేశ్, శ్రీనివాస్, సైదం సురేశ్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

**• ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 15: జిల్లా కేంద్రంలోనీ జనకపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచా రం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవా లక్ష్మిను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రవి, ఖాసిం, గిరి, సాయిలు, ఇర్ఫాన్, వాసిం, మహిళ నాయకురాలు వందన తదితరులు ఉన్నారు.

**• వాంకిడి మండలంలో..**

వాంకిడి, నవంబర్ 15: 60ఏండ్లు పాలించి అన్ని విధాలుగా ఆగం చేసి కష్టాల పాలు చేసిన కాంగ్రెస్ కావాలా పోరాడి రాష్ట్రాన్ని సాధించి అన్ని రంగాల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్ పాలన కావాలో ప్రజలు ఆలోచించాలని జడ్పీటీసీ అజయ్‌కుమార్, వాంకిడి సర్పంచ్ బండే తుకారం విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని పాఠాగూడ, ఎ నోలి, నీంగావ్, పూల్లారా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2014,2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను రెండుసార్లు ప్రజలంతా అభిమానంతో ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే ఎంతటి అభివృద్ధి జరిగిందో కండ్లరా చూస్తున్నామన్నారు. అభివృద్ధి, ప్రశాంత పాలన ఇలాగే కొనసాగేందుకు మరోసారి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి కోవ లక్ష్మిను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టు,తుకారం, సింగిల్ విండో చైర్మన్ జబోరే, పెంటయ్య, కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఆశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**• రెబ్బెన మండలంలో..**

రెబ్బెన, నవంబర్ 15: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ, షాప్‌లు, హోటల్‌లకు వెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న పథకాలు ,గెలిచిన తరువాత చేసే అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, ఎంపీటీసీ పెసరి మధునయ్య, సర్పంచ్‌లు పొటు సుమలత, బోమ్మినేని అహల్యాదేవి, కోఆప్షన్‌మెంబర్ జౌరోద్దీన్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, బీఆర్ఎస్ నాయకులు బోమ్మినేని శ్రీధర్, వినోద్‌జైస్వాల్, దుర్గం భరద్వాజ్, దుర్గం రాజేశ్, రాపర్తి అశోక్, అన్నపూర్ణ మురళీగౌడ్, రామడుగుల శంకర్, వస్రంనాయక్, చంద్రకళ, మన్యం పద్మలతో పాటు పలువురు ఉన్నారు.

**• పథకాలకు బీఆర్ఎస్‌లో చేరికలు**

రెబ్బెన, నవంబర్ 15: తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. మండలంలోని పులికుంట గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎర్గటి అశోక్, టేకాం శ్రీను, టేకాం మల్లయ్య, తోడేటి సుధాకర్, ఎర్గటి విజయ్, సురేశ్, సంతోశ్, చందు, బుర్స రవిలతో పాటు సుమారు 100 మంది స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ మూడోసారి గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్ గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు చెన్న సోమశేఖర్, ఎంపీటీసీ పెసరి మధునయ్య, మాజీ జడ్పీటీసీలు పల్లె ప్రకాశ్‌రావు, అజ్మీర బాబు రావు, పులికుంట సర్పంచ్ బుర్స పోశమల్లు, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్గటి సుధాకర్, నాయకులు మణిక్యాలరావు, టెకాం భీమయ్య, శంకర్, రామన్న, కస్తూరి మహేశ్, భుజంగరావు ఉన్నారు.

**• గ్రామాల అభివృద్ధే ఎజెండా**

తిర్యాణి,నవంబర్ 15: గ్రామాల అభివృద్ధే ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధవారం మండలంలోని లక్ష్మీపూర్, ఖైరిగూడ,కొలంగూడ, తదితర గ్రామాల్లో ఎంపీపీ మర్చుకోల శ్రీదేవి, ఆత్రం యూత్ ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్‌తో కలిసి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. అనంతరం 56 మంది బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆత్రం చెంద్ర శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, గిన్నెదరి, కోయతలండి, చింతపల్లి, కైరిగూడ, గడలపల్లి గ్రామాల్లోని సర్పంచ్‌లు కోవ అర్చన, సుజాత, రుక్మిణి, కుర్సెంగ బాదిరావు, మడావి గుణవంతరావు, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య,శామనపల్లి బ్రహ్మం,ఆత్రం దేవ్ షా, కిలిశెట్టి శంకరయ్య,ఆకుల సత్తయ్య,పులి అర్జున్,ఆయాగ్రామాల్లోని నాయకులు,కార్యకర్తలు, గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**• కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

జైనూర్ నవంబర్ 15: బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిర్పూర్(యు) జడ్పీటీసీ కోవ అరుణ కోరారు. బుధవారం మండలకేంద్రంలోని పలు కాలనీల్లో ఆమె కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. రహదారి పక్క ఉన్న దుకాణాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవలక్ష్మిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్, ఫ్యాక్స్ చైర్మన్ కొడప హన్ను పటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మడావి భీంరావ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కుమ్ర భగ్వంత్‌రావ్, సర్పంచ్‌లు మెస్రం పార్వతి లక్ష్మణ్, మెస్రం రాహుల్ గేడాం లక్ష్మణ్, జామ్ని యువ నాయకులు సతీశ్ ముండే,పవన్ జన్నావార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెస్రం అంబాజీరావ్, హైదర్, తదితరులు ఉన్నారు.

**• కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు నమ్మొద్దు**


సిర్పూర్(యు) నవంబరు 15 : ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ ,బీజేపీ లాంటి ఇతర పార్టీల నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దు అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్ రావ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రే శివాజీ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని గెలిపించాలని ఓటర్లను కోరారు. వారి వెంట మాజీ సర్పంచు ఆత్రం ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు అర్క నాగోరావ్, కుమ్ర భీమ్‌రావ్, కనక అనంద్‌రావ్, ఆత్రం రాజేశ్వర్, సోయం భుజంగ్‌రావ్, పెందొర్ శంకర్ తదితరులు ఉన్నారు.



సిర్పూర్(యు) : ప్రజలకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రే శివాజీ



ఆసిఫాబాద్ లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



జైనూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు